క్లుప్తంగా

17న తాగునీటి సరఫరాలో అంతరాయం

మోతీనగర్‌: మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి ఫేజ్‌ వన్‌లో కొండపాక పంపింగ్‌ మెయిన్‌కు వాల్వ్‌ అమర్చిన నేపథ్యంలో మూసాపేట సెక్టార్‌లో ఈ నెల 17వ తేదీన తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనుంది. ఈ మేరకు మోతీనగర్‌ జలమండలి మేనేజర్‌ విలియం ప్రకాష్‌ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 6 నుంచి, మంగళవారం ఉదయం 6 గంటల వరకు మూసాపేట, భరత్‌ నగర్‌, గాయత్రినగర్‌, బాలానగర్‌ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు.

అనాథ ఆశ్రమానికి సరుకుల అందజేత



సరుకులు అందజేస్తున్న ప్రేమకుమార్‌, దాత రవీంద్రనాథ్‌ ఠాగూర్‌

మోతీనగర్‌: అనాథలు, అభాగ్యులను ఆదుకోవడంలోనే జీవితానికి సార్థకత లభిస్తుందని జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్‌ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ అన్నారు. శుక్రవారం మోతీనగర్‌ సమీపంలోని సారథి నగర్‌ సొసైటీలోని శ్రీఆదర్శ ఫౌండేషన్‌ అనాథ ఆశ్రమానికి వాల్యుయేషన్‌ సంస్థ చైర్మన్‌ జుట్ల రవీంద్రనాథ్‌ ఠాగూర్‌తో కలిసి నిత్యావసర సరుకులను ఆశ్రమ నిర్వాహకులకు అందచేశారు. కార్యక్రమంలో ఎన్‌. నాగేంద్రబాబు, కొల్ల శంకర్‌, ప్రసాద్‌, గోవింద్‌, బాలకృష్ణ, నాగార్జున, శ్రీనివాస్‌, వేముల మహేష్‌, పసుపులేటి ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల కిట్ల పంపిణీ



పరీక్షల కిట్‌ అందజేస్తున్న కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్‌ స్కూల్‌, జూనియర్‌ కళాశాల క్యాంపస్‌ బాలానగర్‌లో క్షత్రియ యూత్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌, ప్యాడ్‌, పెన్నులను అందజేశారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షల కిట్లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జితేందర్‌, పాఠశాల సిబ్బంది, క్షత్రియ యూత్‌ ఫెడరేషన్‌ సభ్యులు సుధీర్‌వర్మ, చైతన్య, కృష్ణంరాజు, రాము, వినయ్‌, గౌతమ్‌, సాయి, సునీత్‌ తదితరులు పాల్గొన్నారు.

పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి



పటేల్‌కుంట పార్కులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌ డివిజన్‌లోని పటేల్‌ కుంట పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి అన్నారు. పార్కు అభివృద్ధి పనులు, వేంకటేశ్వర నగర్‌ పీజేఆర్‌ ఫంక్షన్‌ హాల్‌ వద్ద సీవరేజ్‌ పనులను శుక్రవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పటేల్‌కుంట పార్కులో సెప్టిక్‌ ట్యాంక్‌, క్యాంటిన్‌కు షెడ్డు, వాకింగ్‌ ట్రాక్‌ వంటి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎండీ ఏడీఈ రామారావు, ఏఈ నైనశ్రీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ మేనేజర్‌ ప్రియాంక, నాయకులు పడిగేశ్వరరావు, చెన్నారావు, పర్వతాల సతీష్‌ కుమార్‌, మూకయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం అందజేత

కూకట్‌పల్లి: సద్గురు సేవాలాల్‌ మహారాజ్‌ 286 జయంతి ఉత్సవాలను కేపీహెచ్‌బీ రమ్యా గ్రౌండ్‌లో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నారు. తెలంగాణ గిరిజన సంఘం జోనల్‌ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డికి శుక్రవారం ఆహ్వానాన్ని అందజేశారు.



జనావాసాల మధ్య హై 'టెన్షన్‌'

65 ఏళ్ల క్రితం వ్యవసాయ భూముల్లో ఏర్పాటు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌లో 65 ఏళ్ల క్రితం వ్యవసాయ భూముల్లో హైటెన్షన్‌ లైన్‌ ఏర్పాటు చేశారు. రాను రాను జనాభా పెరగడంతో వ్యవసాయ భూములు కూడా నేడు నివాస ప్రాంతాలుగా మారాయి. నాడు వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసిన హై టెన్షన్‌ లైన్‌ నేడు జన ఆవాసాలకు, రహదారి మధ్యలో ఉంది. దీంతో ప్రజల్లో టెన్షన్‌ మొదలైంది. రోడ్డు మధ్యలో ఆ లైన్‌ స్తంభాలు ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా లైన్‌ మార్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- జనాభా పెరగడంతో నేడు నివాసాల మధ్యలో స్తంభాలు
- ప్రమాదాల బారిన వాహనదారులు





కళింగ ఎన్‌క్లేవ్‌, మల్లికార్జున్‌ నగర్‌ లో రోడ్డు మధ్యలో హైటెన్షన్‌ లైన్‌ స్తంభాలు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: డివిజన్‌లో అతి పొడవైన ఈ హైటెన్షన్‌ లైన్‌ ఎంఎంఆర్‌ గార్డెన్‌ నుంచి మొదలై కళింగ ఎన్‌క్లేవ్‌, మల్లికార్జున నగర్‌ కాలనీ, భాగ్యశ్రీ గార్డెన్‌, ఎల్‌బీనగర్‌, మనసా సరోవర్‌ హైట్స్‌ నుంచి తిరుమలగిరి వరకు ఉంది. ఇంత పెద్ద హైటెన్షన్‌ లైన్‌ ఉండటంతో జనవాసాలకు వచ్చిన హైటెన్షన్‌ లైన్‌ మార్చుతారా? లేక ఇలాగే వదిలేస్తారా? అని తెలియక ప్రజలు తికమక పడుతున్నారు. ఇళ్ల మీది నుంచి హైటెన్షన్‌ వైర్లు ఉండటంతో ఇంటికి మరో ఫ్లోర్‌ వేసుకోలేకపోవడం, ఇంటిపైకి వెళ్తే తక్కువ ఎత్తులో ఉండటంతో ఎక్కడ విద్యుదాఘాతంతో ప్రాణాలు పోతాయో అని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

ప్రమాదాలకు నిలయంగా..

రోడ్డుకు మధ్యలో హైటెన్షన్‌ స్తంభాలు ఉండటంతో వాహనదారులు ఢీకొని ప్రమాదాల బారిన పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. గతంలో స్కూల్‌ వ్యాన్‌ హైటెన్షన్‌ విద్యుత్‌ స్తంభానికి ఢీ కొట్టడంతో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది మరవక ముందే మరో ద్విచక్ర వాహనదారుడు ఢీ కొని గాయాలపాలయ్యాడు. ఇలా నిత్యం ఏదో ఒక చోట ఈ హైటెన్షన్‌ లైన్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయి. హై టెన్షన్‌ లైన్‌ మార్చాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ప్రజలకు నిరాశ తప్పడం లేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

చెదలుపట్టి కూలిన మామిడి చెట్టు



కూలిన మామిడి చెట్టు



విరిగిన విద్యుత్‌ స్తంభం

విరిగిన విద్యుత్‌ స్తంభం.. తప్పిన ప్రమాదం

మూసాపేట: బాలాజీనగర్‌ డివిజన్‌ ప్రగతినగర్‌లో ఓ ఇంటి ముందు ఉన్న మామిడి చెట్టుకు చెదలు పట్టడంతో శుక్రవారం నేలకొరిగింది. విద్యుత్‌ వైర్లపై ఆ చెట్టు కొమ్మలు పడటంతో విద్యుత్‌ స్తంభం విరిగింది. పక్కనే పెళ్లి హల్దీ వేడుక హడావుడిలో బంధువులు ఉన్నారు. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. స్థానికుల వివరాల ప్రకారం .. ప్రగతి నగర్‌లో కిడ్డీ స్కూల్‌ సమీపంలోని విష్ణు నివాసం ముందు మామిడి చెట్టు ఉంది. చెట్టుకు కింది నుంచి నాలుగు అడుగుల ఎత్తువరకు పూర్తిగా చెదలు పట్టింది. పది రోజుల కిందట చెట్టును తొలగించాలని అర్బన్‌ బయోడైవర్సిటీ మేనేజర్‌ విజయరాణికి ఇంటి యజమాని ఫిర్యాదు చేశారు. అధికారులు ఫారెస్ట్‌ డిపార్టుమెంట్‌కి ఫిర్యాదు చేయాలని, వారు అనుమతి ఇస్తే చెట్టును తొలగించవచ్చని చెప్పారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో విరిగి ఎదురింటిపై పడింది. విద్యుత్‌ వైర్లపై చెట్టు కొమ్మలు పడటంతో ఆ బరువుకు పక్కనే ఉన్న విద్యుత్‌ స్తంభం కూడా విరిగింది. విద్యుత్‌ స్తంభం విరిగి పడ్డ పక్క ఇంట్లోనే సిమ్మన్న కొడుకు శ్రీనివాసులు వివాహం జరుగుతోంది. ఇంటి ముందు హల్దీ వేడుక జరుగుతున్న సమయంలో విద్యుత్‌ స్తంభం పడటంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. సుమారు 150 మంది బంధువులు ఈ వేడుకల హడావుడిలో ఉన్నారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్లనే విద్యుత్‌ స్తంభం పడిపోయిందని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్‌ వైద్యం

-ఎమ్మెల్యే వివేకానంద్‌



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్‌

కుత్బుల్లాపూర్‌: సీఎంఆర్‌ఎఫ్‌ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్‌ వైద్యం అందుతుందని ఎమ్మెల్యే వివేకానంద్‌ అన్నారు. సుభాష్‌ నగర్‌ డివిజన్‌ సూరారం కాలనీకి చెందిన ఎల్‌ నాగలక్ష్మి, ఎండీ ఫజల్‌కు ఎల్‌ఓసీ చెక్కులను శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ జగన్‌, నేతలు సురేష్‌ రెడ్డి, రుద్రా అశోక్‌, వేణు యాదవ్‌ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

కుత్బుల్లాపూర్‌ గార్డెన్‌ బస్తీ, జగద్గిరిగుట్ట డివిజన్‌ సంజయ్‌పూరి కాలనీల నూతన కమిటీ సభ్యులు వివేకానంద్‌ను కలిశారు. కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి మాట్లాడారు. కాలనీ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. తమ వంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నేతలు వేణుగోపాల్‌, ప్రధాన కార్యదర్శి నిరుడు రాజేష్‌, ఉపాధ్యక్షుడు అనిల్‌ కుమార్‌, శారద, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సీహెచ్‌ దివ్య, సంజయ్‌గాంధీ నగర్‌ అధ్యక్షులు అరుణ్‌ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శౌకత్‌ పాషా, సభ్యులు రాములు, అనిల్‌, అరవింద్‌, ప్రదీప్‌, సురేష్‌, రాజు, ఇస్మాయిల్‌ పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్‌ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

నిజాంపేట్‌ : నిజాంపేట్‌ జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులకు సామాజిక అవసరాలకు స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జర్నలిస్టు కాలనీ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో బాచుపల్లి తహసీల్దార్‌ పూల్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. 2007 సంవత్సరంలో నాటి ప్రభుత్వం విలేకరులకు సర్వే నంబర్‌ 334 నిజాంపేట్‌లో లే అవుట్‌ చేసి స్థలాలను ఇచ్చిందన్నారు. నాడు స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాలనీ సామాజిక అవసరాలకు స్థలం కేటాయించలేదని వివరించారు. కావున కమ్యూనిటీ హాల్‌ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మారుతి సాగర్‌, శ్రీనివాస్‌, దేవేందర్‌ గుప్తా, గోవిందరావు, జీతయ్య పాల్గొన్నారు.

క్యూ కట్టిన దరఖాస్తుదారులు

బాలానగర్‌: కొత్త రేషన్‌ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మీ సేవా కేంద్రాల్లో అనుమతి ఇచ్చింది. అక్కడ దరఖాస్తు చేసిన ప్రజలు మళ్లీ దరఖాస్తులకు సంబంధించిన పత్రాలను బాలానగర్‌లోని ఏ.ఎస్‌.ఓ. కార్యాలయంలో అందజేస్తున్నారు. దీంతో మూడు రోజులుగా అక్కడి పరిసరాల్లోని జిరాక్స్‌ షాపులకు గిరాకీ పెరిగింది. శుక్రవారం ఏ.ఎస్‌.ఓ.ఆఫీసులోని అధికారులకు దరఖాస్తు ఇచ్చేందుకు దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు.



వైభవంగా ఆలయ తృతీయ బ్రహ్మోత్సవాలు



కుత్బుల్లాపూర్‌: జీడిమెట్ల డివిజన్‌ గోదావరి హోమ్స్‌లోని పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటలకు యాగశాలలో ద్వారతోరణం , ధ్వజకుంభారాధన, మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్ఠ, చతుస్థానార్చన, మూలమంత్ర హవనం, గరుడ హవనం, నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

అక్రమ నిర్మాణాలు సీజ్‌





అక్రమ నిర్మాణాలను సీజ్‌ చేస్తున్న టౌన్‌ప్లానింగ్‌ అధికారులు

కూకట్‌పల్లి: అనుమతులు లేని అదనపు నిర్మాణాలను శుక్రవారం టౌన్‌ప్లానింగ్‌ అధికారులు సీజ్‌ చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి హౌసింగ్‌ బోర్డు కాలనీ, హెచ్‌ఐజీ ప్లాట్‌ 706, భగత్‌ సింగ్‌ నగర్‌ ఫేజ్‌ 2, 1052, వసంత్‌నగర్‌ కాలనీ, ప్లాట్‌ నంబర్‌ 520లను సీజ్‌ చేశారు. అనుమతులు లేకుండా అదనపు నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా సమ్మక్క, సారలమ్మల జాతర



పూజలో పాల్గొన్న భక్తులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్‌, జగద్గిరిగుట్ట, పాపిరెడ్డినగర్‌లో సమ్మక్క, సారలమ్మల ఆలయంలో మినీ మేడారం జాతరలో భాగంగా శుక్రవారం భక్తులు అమ్మవార్లకు బెల్లంతో కూడిన బంగారంతో ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు దరువులు, మేళ తాళాలతో, శివ సత్తుల నృత్యాలతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి గద్దెలకు పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో చంద్రారెడ్డి, శ్రీధర్‌ పటేల్‌, బాలు యాదవ్‌, పర్వతాలు యాదవ్‌, సాయి, యాదగిరి, శ్రీధర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలోని ఎన్‌టీఆర్‌ నగర్‌ బేతెల్‌ గాస్పల్‌ చర్చి నిర్వాహకులు గోపి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన చిన్నారులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌ గౌడ్‌ హాజరై చిన్నారులుకు మెడల్స్‌, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



చిన్నారులతో కార్పొరేటర్‌ వెంకటేష్‌గౌడ్‌ తదితరులు

విద్యుత్‌ కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందంజ



విద్యుత్‌ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో ప్రభాకర్‌ రెడ్డి, రమేష్‌

మోతీనగర్‌: విద్యుత్‌ కార్మికుల సమస్యల పరిష్కారంలో విద్యుత్‌ ఎంప్లాయీస్‌ 1104 యూనియన్‌ ముందంజలో ఉంటుందని గ్రీన్‌లాండ్‌ డివిజన్‌ అధ్యక్షుడు తంగెళ్ల రమేష్‌ అన్నారు. యూనియన్‌ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా శుక్రవారం మోతీనగర్‌ విద్యుత్‌ కార్యాలయం వద్ద యూనియన్‌ జెండాను వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ ప్రభాకర్‌ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సోమేష్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ రాజశేఖర్‌, ప్రభాకర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కూకట్‌పల్లి డాక్టర్‌ రావూస్‌ ఈఎన్‌టీ ఆసుపత్రిలో ఏషియన్‌ పసిఫిక్‌ కాన్ఫరెన్స్‌ క్లాక్లియర్‌ ఇంప్లాంట్‌ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, వైద్యులు, సైంటిస్టులు హాజరయ్యారు. రావూస్‌ ఈఎన్‌టీ హాస్పిటల్స్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ రావు మాట్లాడుతూ.. అడ్వాన్స్‌ బయోనిక్స్‌ సంస్థ సహకారంతో మొట్టమొదటిసారిగా ఈ కాన్ఫరెన్స్‌ నిర్వహించినట్లు తెలిపారు. – కూకట్‌పల్లి

దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి

- బార్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కూకట్‌పల్లి: రంగారెడ్డి జిల్లా కోర్టు హాల్‌లో న్యాయమూర్తిపై దాడిని నిరసిస్తూ కూకట్‌పల్లి బార్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి బార్‌ అసోసియేషన్‌ ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్‌ గౌడ్‌, జాయింట్‌ సెక్రటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్‌ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, బార్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షులు అర్చన, ప్రకాష్‌రావు, శ్రీనివాస్‌ రెడ్డి, జాకీర్‌ హుస్సేన్‌, అఖిలేషన్‌, సీనియర్‌ న్యాయవాది కేసాని సురేష్‌బాబు, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

చెత్త వేయకుండా అందమైన చిత్రాలు



చెత్త వేయకుండా వేసిన చిత్రం

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌, బబ్బుగూడ, అవంతినగర్‌ తోట ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం వేస్తున్నారు. అంతేకాకుండా మూత్ర విసర్జన సైతం చేస్తుండే వారు. దీంతో ఆ పరిసర ప్రాంతాలు దుర్గంధం, దుర్వాసన వస్తుండటంతో నివాసితులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏజీఐ గ్రీస్‌ ప్యాక్‌ గ్లాస్‌ ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు ఫ్యాక్టరీకి సంబంధించిన వాహనాల రాకపోకలు కొనసాగిస్తుంటాయి. దీంతో యాజమాన్యం స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతగా నాలాపైన రోడ్డుకు ఇరువైపులా నాలా కనిపించకుండా, చెత్తా చెదారం వేయకుండా చెట్ల రూపాల చిత్రాలను వేయించారు. దీంతో సమీప నివాసితులు, అటుగా వెళ్లే పాదాచారులకు చూడటానికి ఎంతో అందంగా కనిపించటమే కాకుండా చెత్తా చెదారం వేయటం లేదు. దీంతో ఆ ప్రాంత నివాసితులు, పాదాచారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా ఎల్లమ్మ చెరువు సుందరీకరణ

- కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌



గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ వెంకటేష్‌గౌడ్‌ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గుతుందన్నారు. అదే విధంగా చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా చెరువు చుట్టూ మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మతులు, వాకింగ్‌ ట్రాక్‌ పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణకు ఎంఎల్‌ఓ ఆయిల్‌ బాల్స్‌ను చెరువులో వేయించారు. ఆయిల్‌ బాల్స్‌తో లార్వా దశలోనే దోమలు మృతి చెందుతాయన్నారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణగౌడ్‌, పాండుగౌడ్‌, పోశెట్టి గౌడ్‌, ఎంటమాలజీ సూపర్‌వైజర్‌ డి. నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుదత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

మూసాపేట: భరత్‌నగర్‌ కాలనీలోని హరిహర క్షేత్రంలో త్రిమూర్తి స్వరూప గురుదత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్‌ నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణపతి పూజ, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, గణపతి హోమం, దత్తాత్రేయ స్వామి మూల మంత్ర హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం దేవతా హోమం, పూజలు, యంత్రస్థాపన, ఉదయం 8.40 గంటలకు స్వామి విగ్రహ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు ఆలయ 23వ వార్షిక వేడుకలు

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ పర్వతన్‌నగర్‌ చౌరస్తాలోని సిద్ధి వినాయక శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, నవకలశ స్నపన మహోత్సవం, అమ్మవారికి మహా కటాభిషేకం ,, పార్వతి పరమేశ్వరుల కల్యాణం, అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.